క్లుప్తంగా

నలందలో కేసాట్ పరీక్ష



పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి నలంద హైస్కూల్‌లో ఆదివారం హైదరాబాద్‌కు చెందిన ఈ–అభ్యాస్ ఐఐటీ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్టు(కేసాట్) నిర్వహించారు. జగిత్యాల, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. కేసాట్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు హైదరాబాద్ రవీంద్ర భారతిలో త్వరలో నిర్వహించే కార్యక్రమంలో ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేయనున్నట్లు అకాడమీ తెలంగాణ జోనల్ ఇన్‌చార్జి మణికంఠ తెలిపారు. పరీక్షల వల్ల విద్యార్థులు మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులలో ప్రావీణ్యం సాధిస్తారని నలంద హైస్కూల్ కరస్పాండెంట్ ప్రసాద్ తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి



రుద్రూర్: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్‌రాజ్ ఆగ్రో ఇండస్ట్రీ(రైస్ మిల్)ని ఆదివారం డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో ఇండస్ట్రీలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిరుద్యోగులకు అవకాశాలు కల్పించాలన్నారు. రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, రైతు బంధు మండల కన్వీనర్ తోట సంగయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ సంజీవులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని శక్కర్‌నగర్ కాలనీలో అంబేడ్కర్ భవనానికి స్థలాన్ని కేటాయించిన ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ చిత్రపటానికి దళిత సంఘాల నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. అంబేడ్కర్ భవన నిర్మాణం కోసం శక్కర్‌నగర్ కాలనీలోని ఎన్ఎస్ఎఫ్‌కు చెందిన కో–ఆపరేటివ్ స్థలాన్ని కేటాయించడం అభినందనీయం అన్నారు. ఈ స్థలాన్ని కేటాయించిన ఎమ్మెల్యేకు దళితుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దళిత నాయకులు రేకం దాసు, పెర్క స్వామి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నిన్నె కృష్ణ, యాదగిరి, సాగర్, స్వామి, సురేందర్, శివ, తదితరులున్నారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ



ఖలీల్‌వాడి: నగరంలోని మూడో రోజు టౌన్ పోలీస్ స్టేషన్‌ను నిజామాబాద్ ఏసీపీ కిరణ్ కుమార్ ఆదివారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్సై శ్రవణ్ కుమార్‌ను అడిగి కేసుల వివరాలు తెలుసుకున్నారు.

ఆలయ వార్షికోత్సవం

బోధన్‌టౌన్(బోధన్): రాకాసీపేట్‌లోని మున్సిపల్ వాటర్ వర్క్స్‌లో గల సంకట విమోచన గణపతి ఆలయ ఐదవ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆమేర్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీమణి అయేషా హాజరై అన్నదానం చేశారు. వార్షికోత్సవంలో కౌన్సిలర్ పాల్, మండల అధ్యక్షుడు సంజీవ్ కుమార్, నాయకులు తోకల గంగారెడ్డి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గాలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని పెద్దబజార్‌లో ఒకటవ తర్ప ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రుద్రవేణి అశోక్, ఉపాధ్యక్షుడిగా సాంబడి ప్రతాప్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముదిరాజ్ సంఘం అభివృద్ధికి కృషిచేస్తామని నూతన అధ్యక్షుడు అశోక్ అన్నారు.

కేబీఏ నూతన కార్యవర్గం..

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని కమ్మర్‌పల్లి బ్యాడ్మింటన్ అసోసియేషన్(కేబీఏ) నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అహ్మద్ హుస్సేన్, ఉపాధ్యక్షుడిగా కొమ్ముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చిలివేరి పవన్ కుమార్‌ను ఎన్నుకున్నారు.

రాజకీయ ప్రాతినిధ్యం కల్పించండి

- గోసంగి కులస్తులు ఆర్థికంగా, సామాజికంగా వెనకబడ్డారు
- ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు భైరి వెంకటేశం



మాట్లాడుతున్న ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు భైరి వెంకటేశం

నిజామాబాద్‌నాగారం: గోసంగి కులస్తులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు భైరి వెంకటేశం డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని టీఎన్జీవోస్ భవనంలో జరిగిన గోసంగి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గోసంగి కులస్తుల సాంఘిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. జిల్లాలో సుమారు లక్ష మంది గోసంగి కులస్తులు ఉన్నప్పటికీ వారు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయపరంగా అత్యంత వెనకబడి ఉన్నారన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో ఎస్సీ ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఉపకులాల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బుచ్చన్న, జిల్లా అధ్యక్షుడు రాజేష్, నేతలు లక్ష్మణ్, పరుశురాం, నరేష్ ఉన్నారు.

సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపు



మాట్లాడుతున్న సంఘం చైర్మన్ నాగయ్య

డిచ్‌పల్లి: ఇందూరు డిచ్‌పల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం(ఎఫ్‌పీవో) సర్వసభ్య సమావేశానికి రైతులందరూ హాజరై విజయవంతం చేయాలని సంఘం చైర్మన్ మాచర్ల నాగయ్య కోరారు. ఆదివారం డిచ్‌పల్లి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడారు. డిచ్‌పల్లి ఎఫ్‌సీఐ గోడౌన్స్ సమీపంలోని సంఘం కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నాబార్డు డీడీఎం నగేష్, జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్‌లు అతిథులుగా హాజరై రైతులనుద్దేశించి ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. రైతు సమస్యలు, పంట ఉత్పత్తులను అధిక ధరలకు ఎలా అమ్ముకోవాలనే అంశాలపై చర్చిస్తారని చెప్పారు. కార్యక్రమంలో సంఘం డైరక్టర్ వేల్పూర్ భూమయ్య, కదం పెంటయ్య, నాబార్డ్ అధికారి రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



బాలు నాయక్

మోపాల్(నిజామాబాద్‌రూరల్): సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని మండల ఉపసర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలు నాయక్ ఆదివారం విజ్ఞప్తి చేశారు. 15 కోట్ల గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని, బంజారాల సమాజాభివృద్ధికి, చైతన్యానికి గిరిజన బిడ్డలను భక్తిమార్గంలో నడిచేలా కృషి చేశారని తెలిపారు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మహారాజ్ జయంతిని నిర్వహించడం చాలా సంతోషకరమని, ఇందుకు సీఎం కేసీఆర్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మహారాజ్ జయంతి రోజైన ఫిబ్రవరి 15న ఉద్యోగులు, అన్ని పాఠశాలలకు సెలవు దినంగా ప్రకటించాలని బాలు నాయక్ విజ్ఞప్తి చేశారు.

స్వామి దయానంద సరస్వతి జయంతి



యజ్ఞం నిర్వహిస్తున్న యోగ సమితి సభ్యులు

నిజామాబాద్ సిటీ: నగరంలోని దేవిరోడ్డు చౌరస్తా భారత్ స్వాభిమాన్ ట్రస్ట్(బీఎస్‌టీ) కార్యాలయంలో ఆదివారం ఆర్య సమాజ్ వ్యవస్థాపకులు మహర్షి దయానంద సరస్వతి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఎస్‌టీ ఇందూర్ జిల్లా కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణ కోసం వైదిక యజ్ఞం నిర్వహించారు. ఆర్య యజ్ఞ పురోహితుడి విజయ్ కుమార్ వ్యవహరించారు. కార్యక్రమంలో బీఎస్‌టీ జిల్లా అధ్యక్షుడు గంజి సాయన్న, పతంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షుడు తొర్తి బుచ్చన్న, మహిళా పతంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షురాలు సునీత, ఉపాధ్యక్షులు అంజనేయులు, రంజిత్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కిషన్, కోశాధికారి గంగాధర్, కార్యవర్గ సభ్యులు సుదర్శన్ గుప్తా, జయరాజ్, తులసీదాస్, ప్రవీణ్ కుమార్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి మాజీ సర్పంచ్ మెట్టు నరేశ్‌ను దళిత సంఘాల నాయకులు ఆదివారం పరామర్శించారు. ఇస్సాపల్లిలో భూమి ఆక్రమణను అడ్డుకున్న ఆయనను కొందరు వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు. దీంతో దళిత సంఘాల నాయకులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిని అధికారులు కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. నాయకులు బంగారు సాయిలు, విజయ్ కుమార్, మూగ ప్రభాకర్, కేశ్‌పల్లి రవి, పాంగ్ర శంకర్, అన్వర్ అలీ, షేక్ హుస్సేన్, తదితరులు ఉన్నారు.

యాసంగి పంటలకు భరోసా



సాలూర శివారులో పంప్ హౌస్ ద్వారా ప్రవహిస్తున్న మంజీర నీరు



మంజీర నది ఒడ్డున నిర్మించిన సాలూర ఎత్తిపోతల పథకం ప్రధాన పంప్ హౌస్ (ఫైల్)

- అండగా నిలుస్తున్న సాలూర ఎత్తిపోతల పథకం
- సమష్టి కృషితో మంజీర జలాలను వినియోగించుకుంటున్న రైతులు
- అవసరం మేరకు పంటల సాగుకు వినియోగం, అనంతరం చెరువుల్లో నిల్వ

బోధన్‌రూరల్(బోధన్): సాలూర మండలం కేంద్రం శివారులోని మంజీర నది తీరంలో నిర్మించిన ఎత్తిపోతల పథకం అన్నదాతలకు అండగా నిలుస్తుంది. ఏళ్లుగా రైతులకు వానాకాలం, యాసంగి పంటలకు సాగు నీటిని అందిస్తున్న ఈ పథకం ఆ ప్రాంత రైతులకు వరంగా మారింది. సాలూర శివారులో ఉన్న రైతులు అందరూ సమష్టి కృషితో ఈ ఎత్తిపోతల పథకాన్ని సద్వినియోగం చేసుకుంటూ పండించే పంటలకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నారు. రైతు ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న వైఎస్ రాజశేఖర రెడ్డి చొరవతో నిర్మించిన ఈ సాలూర ఎత్తిపోతల పథకం జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుంది. 2009లో నిర్మాణం పూర్తి చేసుకుని ప్రతి ఏటా వానాకాలం, యాసంగి పంటలకు సాగు నీటి భరోసా కల్పిస్తున్న ఈ ఎత్తిపోతల పథకాన్ని రైతులు నిర్వహణ ఖర్చులు భరించుకుంటూ పంటలను పండించుకుంటున్నారు. ప్రస్తుత యాసంగిలో ఈ ఎత్తిపోతల పథకం ద్వారా అత్యధికంగా వరి, ఆరుతడి పంటలకు మంజీర నీళ్లను వాడుకుంటూ కాలువలతో గ్రామంలోని చెరువుల్లో సైతం నీటిను నిల్వ చేసుకుంటున్నారు.

వైఎస్ రాజశేఖర రెడ్డి చొరవతో...

గతంలో బోధన్ మండలంలో మేజర్ గ్రామ పంచాయతీగా ఉండి ప్రస్తుతం మండల కేంద్రంగా ఏర్పడిన సాలూరలో అత్యధిక కుటుంబాలు వ్యవసాయంపైనే ఆధారం పడి జీవనం సాగిస్తున్నాయి. సాలూర రైతులు పదేళ్ల క్రితం వరకు వర్షాల ఆధారంగా పంటలను సాగు చేసి ఎన్నో కష్టానష్టాలను ఓర్చుకున్నారు. పక్కనే మంజీరా నది పారుతున్నా సాగు నీటి కోసం ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని సాలూర అన్నదాతలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా ఎత్తిపోతల పథకం కోసం అప్పట్లో రూ.3 కోట్ల నిధులు మంజూరు చేశారు. భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. 2009లో పథకం పూర్తయి వినియోగంలోకి వచ్చింది. అప్పటి నుంచి ఏటా రెండు పంటలకు మంజీర నీళ్లను వినియోగించుకుంటూ సాగు నీటి కష్టాలు లేకుండా చూసుకుంటున్నారు. సాలూర శివారులో 16 వందల ఎకరాల వరకు ఎత్తిపోతల పథకం ద్వారా నీరందుతోంది. ఎత్తిపోతల ద్వారా మంజీరా నీటిను వినియోగించుకునే రైతులు ఎకరాకు రూ.800ల చొప్పున డబ్బులు చెల్లిస్తూ విజయవంతంగా ఎత్తిపోతల పథకం నిర్వహణ చేసుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఆ నీటితోనే వరి పండిస్తున్నా



సాలూర శివారులో నాకు ఎకరన్నర పొలం ఉంది. మా పొలంలో బోరు లేదు. ఎత్తిపోతల పథకం ద్వారా వచ్చే నీటితోనే వానాకాలం, యాసంగిలో వరి సాగు చేస్తున్నాను. ప్రతి సీజన్‌లో ఎకరాకు రూ.800ల చొప్పున చెల్లిస్తాను. ఈ ఎత్తిపోతల పథకంతో పంటల సాగు భరోసాగా ఉంది. రైతులందరం కలిసి అవసరం కొద్ది మంజీర నీరు వాడుకుంటాం.

– గద్దం. రాచప్ప, రైతు, సాలూర

చెరువుల్లోనూ నింపుకుంటున్నాం



మంజీన నది ఒడ్డున నిర్మించిన సాలూర ఎత్తిపోతల పథకం ఎన్నో ఏళ్లుగా వానాకాలం, యాసంగి పంటలకు పంటల సాగుకు సాగునీటి భరోసాను అందిస్తుంది. రైతులందరం సమన్వయంతో మంజీర నీటిని ఎత్తిపోతల పథకం పంప్ హౌస్‌లు, కాలువల ద్వారా పంటల కోసం వాడుకుంటున్నాం. చెరువుల్లో సైతం మంజీర నీటిను నిల్వ చేసుకుంటున్నాం.

– మైదపు నాగరాజు, రైతు, సాలూర

ఫ్యాక్టరీల మూసివేతతో కార్మికులకు అన్యాయం



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్

బోధన్: జిల్లాలో వ్యవసాయాధార షుగర్ ఫ్యాక్టరీలను మూసి వేసి రైతులు, కార్మికులకు ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బోధన్ ఎన్డీఎస్ఎల్‌ను స్వాధీనం చేసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా.. ఆచరణకు నోచుకోలేదని, లేఆఫ్ ప్రకటించి ఫ్యాక్టరీని మూసివేసి ఏడున్నరేళ్లు గడిచినా పునరుద్ధరించకుండా చోద్యం చూస్తోందని పేర్కొన్నారు. బకాయి వేతనాలు చెల్లించకుండా కార్మికులను తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తోందన్నారు. అలాగే సారంగపూర్ కో–ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ మూతపడి ఉంద న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు షుగర్ ఫ్యాక్టరీల మూసివేతపై పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని రాకాసీపేట్‌లో నిర్వహించిన ఏరియా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ప్రభుత్వాస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నా మని చెబుతున్నారని, కానీ క్షేత్ర స్థాయిలో ఆ పరి స్థితి లేదన్నారు. బోధన్ జిల్లా ప్రభుత్వాస్పత్రిలో వై ద్యులు సమయ పాలన పాటించకుండా, సకాలంలో అందుబాటులో ఉండకపోవడంతో కాన్పునకు వచ్చిన మహిళలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తోందని ఆరోపించారు. నాయకులు యేశాల గంగాధర్, గంగాధర్ అప్పా, శ్రీనివాస్, సబ్బానీ లత పాల్గొన్నారు.

జిల్లా ఉద్యమానికి శివ సంఘటన మద్దతు



బోధన్: బోధన్ కేంద్రగా ప్రత్యేక జిల్లా సాధన కోసం న్యాయవాదులు చేపట్టిన ఉద్యమానికి శివ సంఘటన(వీరశైవ లింగాయత్) నాయకులు మద్దతు తెలిపారు. ప్రత్యేక జిల్లా సాధన కోసం బా ర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 56వ రోజుకు చేరాయి. దీక్షలో శివ సంఘటన జిల్లా, డివిజన్ ప్రతినిధులు శుభం పటేల్, సిద్దాపూర్ శివకుమార్, విలాస్, బార్ అసో సియేషన్ ప్రెసిడెంట్ ఎం.గంగారెడ్డిలు కూర్చున్నారు. వామపక్ష పార్టీల నాయకులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

కాటికాపరులకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలి



మాట్లాడుతున్న బీజేపీ నేత వినయ్‌రెడ్డి



మీటింగ్‌లో మాట్లాడుతున్న దినేష్ కులాచారి

- ఆర్మూర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డి

సుభాష్‌నగర్: గిరిజనులకు పోడు పట్టాలు ఇస్తానని హామీనిచ్చి, లక్షల ఎకరాల భూమిని లాక్కున్నాడని, వారిని అరెస్ట్ చేసి జైలు పాల్జేశారని బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. నగరంలోని 45వ డివిజన్‌లో శక్తి కేంద్రం ఇన్‌ఛార్జి దొంతుల రవి అధ్యక్షతన ప్రజా గోస – బీజేపీ భరోసా కార్యక్రమానికి వినయ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. చెప్పులు కుట్టే వారికి, కాటి కాపరులకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కల్వకుంట్ల కుటుంబానికి కనక వర్షంగా మారిందని, ప్రజల పాలిట శాపంగా మారిందని విమర్శించారు. ప్రాజెక్ట్‌తో కోటి ఎకరాలకు నీరు రాలేదని, కానీ రూ.వేల కోట్ల భారాన్ని మాత్రం తెలంగాణ ప్రజలపై మోపుతున్నారన్నారు. నాయకులు నారాయణ యాదవ్, రోషన్, యెండల సురేష్, ముల్క రవి, మహిపాల్, నవీన్, సాగర్, వెంకటేష్ పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్ మండలంలో..

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం బీజేపీ ప్రజాగోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ నిర్వహించింది. రూరల్ మండల బీజేపీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో మల్కాపూర్ తండా, మల్లారం, ధర్మారం, బోర్గాం(పి), మాధవనగర్ గ్రామాలలో బైక్ ర్యాలీలు చేసి కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రూరల్ ఇన్‌చార్జి దినేష్ కులాచారి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చని హామీలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతల శ్రీనివాస్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, 4, 5వ డివిజన్ కార్పొరేటర్లు ప్రమోద్, సౌజన్య, రూరల్ అసెంబ్లీ ఇన్‌చార్జి పద్మారెడ్డి, శక్తి కేంద్రం ఇన్‌చార్జిలు జల్సారాజు, అన్నం గోపి, వేణు, బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలి



మాట్లాడుతున్న డిచ్‌పల్లి సర్పంచ్ గద్దం రాధా కిష్టారెడ్డి

డిచ్‌పల్లి: యువత చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని అప్పుడే సమాజంపై పూర్తి అవగాహన కలుగుతుందని డిచ్‌పల్లి గ్రామ సర్పంచ్ గద్దం రాధా కిష్టారెడ్డి అన్నారు. ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమాజ సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నట్లు తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు మాట్లాడుతూ.. యువత స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో ఇతరులకు మానవత్వంతో సేవ చేసేందుకు యువత ముందుండేలా చూసేందుకే మండలాల వారిగా కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

సంస్థ డిచ్‌పల్లి మండల కమిటీ

సమన్వయకర్తలుగా హరీష్, యాదగిరి, నవీన్, శ్రీకాంత్‌లని ఎంపిక చేశారు. మిగతా యువకులు మండల కమిటీ సభ్యులుగా కొనసాగుతారని సాయిబాబు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆనది రవీందర్, బూస నర్సయ్య, గిరి, తదితరులు పాల్గొన్నారు.

14న ఫుడ్ బ్యాంక్ 7వ వార్షికోత్సవం

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ ఫుడ్ బ్యాంక్ 7వ వార్షికోత్సవం ఈ నెల 14న నగరంలోని న్యూ అంబేడ్కర్ భవనంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు నవీన్(చంటి) ఆదివారం తెలిపారు. 365 రోజుల పాటు అన్నదానం చేయనున్నట్లు వెల్లడించారు. వార్షికోత్సవం సందర్భంగా నూతన వాలంటీర్లకు ఆహ్వానం పలుకుతున్నామని, స్వచ్ఛందంగా చేరేవారు 9966830143 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,400	వెండి (కిలో)	71,500
22 క్యారెట్స్	53,835	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	25	క్యాప్సికం	40	60
బెండకాయ	50	70	గాజరుగడ్డ	20	40
బీరకాయ	50	60	పచ్చిమిర్చి	20	40
దొండకాయ	30	50	దోసకాయ	30	50
బీర్నీసుకాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	30	50	గోబిపువ్వు	25	40
పాలకూర	15	30	బీట్‌రూట్	20	40
మెంతికూర	25	50	గోరు చిక్కుడు	45	60
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	35	60
పుదీనా	40	60			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1– అమిగోస్–10.30,1.30,4.30 7.30,10.30
స్క్రీన్–2– పఠాన్(హిందీ)–4.30,10.30 మైఖేల్ –7.30
స్క్రీన్–3– పఠాన్(హిందీ)–1.30 వసంత కోకిల–4.40 రైటప్ పద్మభూషణ్ –7.40,10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– అమిగోస్–10.30,1.30,4.30 7.30,10.30
స్క్రీన్–2 – రైటర్ పద్మభూషణ్–11.25, 2.05, 8.00,10.40 పఠాన్–(హిందీ)–4.45
స్క్రీన్–3– పఠాన్–(హిందీ)–12.35,6.45 10.00 పాప్‌కార్న్–(తెలుగు)–3.50
స్క్రీన్–4– ఇట్స్ పూరి లవ్(తెలుగు)–10.50 చెడ్డి గ్యాంగ్–1.40 వాల్తేరు వీరయ్య –4.35 వసంత కోకిల–7.55 దిల్‌వాలే దుల్హనియా లేజాయింగే –(హిందీ)–10.40

దేవి – అమిగోస్
నటరాజ్ – పఠాన్ (హిందీ)
లలితామహల్ – వాల్తేరు వీరయ్య
శ్రీదేవి – ఐపీఎల్
విజయ్ – వసంత కోకిల